క్లుప్తంగా

‘ఓపెన్'లో ప్రవేశాలకు గడువు పెంపు

మధిర: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ కోర్సుల్లో చేరడానికి ప్రవేశ గడువును ఈనెల 26 వరకు పెంచినట్లు మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ శీలం ఇందిర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, పాలిటెక్నిక్ డిప్లమా, ఐటీఐ ఉత్తీర్ణులైన విద్యార్థులు సంబంధిత సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆదివాసీలకు, ట్రాన్స్‌జెండర్లకు, దివ్యాంగులకు అడ్మిషన్ ఫీజు లేదని ఆమె తెలిపారు. వివరాలకు 9553359879, 9666366833 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

బీమా చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎస్‌బీఐ మేనేజర్ వేణు

వైరా: వైరా బీసీ కాలనీకి చెందిన మర్సకట్ల వెంకటేశ్వర్లు మరణించగా ఆయన స్థానిక స్టేట్ బ్యాంకులో ఖాతా ఉండటంతో ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా కింద మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును శనివారం బ్యాంకు అధికారులు వెంకటేశ్వర్లు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ మేనేజర్ వేణు మాట్లాడుతూ... ఖాతా ఉన్న ప్రతీ ఒక్కరు రూ.436 కట్టి బీమా చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది భరత్, బ్యాంకు మిత్ర రమేష్, వెంకట్, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీలో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు

కొణిజర్ల: మండలంలోని తనికెళ్ల గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఈ నెల 15, 16 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె.రజని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చేరదలిచిన గిరిజన బాలికలు ఒరిజినల్ సర్టిఫికెట్లతోదరకాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

దాడి ఘటనపై కేసు నమోదు

బోనకల్: బోనకల్ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన దాడి ఘటనపై శనివారం కేసు నమోదైంది. బోనకల్‌కు చెందిన బొబ్బిళ్ల నరసింహారావు, మరీదు శ్రీను మధ్య వ్యక్తిగత కక్షల నేపథ్యాన శ్రీనుపై నరసింహారావు కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో శ్రీనుకు గాయాలు కాగా ఆయన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.వెంకన్న తెలిపారు.

పోస్టర్లు ఆవిష్కరణ



ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధి రెండో వార్డులో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి శనివారం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వేముల శివకృష్ణ మాట్లాడుతూ.. ఈనెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వేముల బాలయ్య, ఆంజనేయులు, ఏడుకొండలు, శ్రీనివాసరావు, తిరపతిరావు, శ్రీను, విజయ్, రామకృష్ణ, కొండలు, రాము, గురప్ప, గోవిందరావు, రవి పాల్గొన్నారు.

సరుకుల పంపిణీ



సత్తుపల్లిరూరల్: మండలపరిధిలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన పేద కుటుంబాలకు సుధా హెర్బల్ చారిటబుల్ ఫౌండర్, అనువంశీక ఆయుర్వేద వైద్యురాలు కొనకళ్ల సుధారాణి శనివారం నెలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరకులు వితరణగా అందజేశారు. సదరు కుటుంబాలకు ఆమెకు కృతజ్ఞతలు తెలిపాయి.

వైద్యశిబిరం

చింతకాని: మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలోని సమీకృత ఎస్సీ బాలుర వసతి గృహంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె దవాఖానా వైద్యులు వేణుమాధవ్ విద్యార్థులను పరీక్షించి మందులు పంపిణీ చేసి పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గృహ సంక్షేమాధికారి కొత్త వెంకటేశ్వరరావు, ఏఎన్ఎం సుజాత, వసతి గృహ సిబ్బంది వెంకటేశ్వర్లు, మహేందర్, కార్తీక్, దిలీప్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

చీడపీడలపై డ్రోనాస్త్రం..



పత్తి పైరుపై మందు స్ప్రే చేస్తున్న డ్రోన్..

డ్రోన్‌తో పురుగు మందులు స్ప్రే

- కూలీల కొరతకు చెక్.. తక్కువ సమయంలో ఎక్కువ పని
- పురుగుల మందులు కూడా ఆదా..

సండే స్పెషల్

తల్లాడ: వ్యవసాయంలో యాంత్రీకరణ పెరుగుతుంది. రైతులకు సమయం, ఖర్చు ఆదా అవటానికి ఎన్నో మిషన్లు, యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. కానీ చీడపీడలకు నివారణకు పురగు మందు స్ప్రే చేసే డ్రోన్ మాత్రం ప్రత్యేకం. ఇంతకు మందు పురుగుమందులు కొట్టాలంటే కూలీలు, పవర్ స్ప్రేయర్ కోసం రైతులు ఎదురుచూడాల్సి వచ్చేది. ఇప్పుడా పరిస్థితి లేకుండా డ్రోన్ సాయంతో అతి తక్కువ సమయంలో మందు స్ప్రే చేస్తున్నారు. ప్రస్తుతం మండలంలో కూలీల కొరత బాగా ఉండటంతో రైతులు డ్రోన్‌ను ఆశ్రయిస్తున్నారు.

అన్ని రకాల పైర్లకు..

డ్రోన్‌తో అన్ని రకాల పైర్లపై పురుగుమందులు కొట్టొచ్చు. ప్రస్తుతం పత్తి పైరు బాగా ఎదిగి పూత పిందె దశలో ఉంది. ఈ దశలో పత్తిలో ఆకుచుట్టు, కాయతొలుచు పురుగు, పూత, పిందె రాలడం వంటి చీడ పీడలు ఆశించడం, ఆకుమచ్చ తెగులు కూడా అక్కడక్కడా కనిపిస్తాయి. అలాగే వరి పైరు కూడా సాగు చేసి రెండు నెలలు కావొస్తుండటంతో చీడ పీడలు ఆశించడానికి ఆస్కారం ఉంది. ఇలాంటి పరిస్థితిలో డ్రోన్ సాయంతో పురుగు మందులు స్ప్రే చేస్తున్నారు.

వరికి మరింత సౌలభ్యం..

వరి పైరు ఎదుగుతున్న కొద్ది దాని దుబ్బులు బాగా దగ్గరకు ఉండటం, పైరులో నీరు కట్టినప్పుడు బురద బాగా ఉండటంతో పవర్ స్ప్రేయర్ ద్వారా మందు కొట్టాలంటే కొంత వ్యయ ప్రయాసలతో కూడిన పని. 15 లీటర్ల నీటితో పాటు మరో 5 కిలోల బరువు ఉన్న పవర్‌స్ప్రేయర్‌ను వీపుపై తగిలించుకొని పైరులో తిరిగి మందు స్ప్రే చేయాల్సి ఉంటుంది. నాటు వేసే పద్ధతితో మాగాణిలో బాగా బురద ఉంటుంది. దీంతో మనుషులతో పని సాగదు. ఇలాంటి పరిస్థితిలో డ్రోన్ బాగా ఉపయోగపడుతుంది. వరి పైరుపై నుంచి మందు స్ప్రే చేస్తుంది. పైరుకు ఏ మాత్రం నష్టం ఉండదు.

సమయం, మందు ఆదా..



డ్రోన్ ట్యాంక్‌లో నీరు నింపుతున్న రైతు

పంపులతో పురుగుమందు స్ప్రే చేయాలంటే కూలీలతో పాటు పవర్ స్ప్రేయర్, పెట్రోల్‌తో పాటు నీరు మోయటానికి దగ్గరలోనే ఉంచుకోవాలి. ఇద్దరు కూలీలు, ఇద్దరు మందు కొట్టే వారు అవసరం అవుతారు. వారు రోజంతా ఎనిమిది ఎకరాల్లో స్ప్రే చేస్తారు. కానీ డ్రోన్‌తో మందు కొట్టేటప్పుడు నీరు ఉన్న దగ్గర పట్టుకోవచ్చు. సమయం, మందులు కూడా ఆదా అవుతాయి. డ్రోన్ నిర్వాహకులకు ఫోన్ చేసిన వెంటనే ఆటోలో వచ్చి మందు కొట్టిపోతారు. ఎకరానికి రూ.400 చొప్పున రెండు గంటల్లోనే ఎనిమిదెకరాల్లో మందు స్ప్రే చేసి వెళ్లారు. అంతేకాక నీరు కూడా తక్కువగానే పడుతుంది. కూలీలతో ఎకరానికి 90 లీటర్లు నీరు పడుతుండగా డ్రోన్‌కు 15 లీటర్ల నీరు సరిపోతుంది. మందు కూడా డ్రోన్‌తో 20 శాతం అవుతుంది. సమయం ఆదా అవతుండటంతో ఉదయం మందు కొట్టినా సాయంత్రం వర్షం వచ్చేలోగా పని పూర్తవుతుంది.

డ్రోన్‌తో స్ప్రే చేయిస్తున్నాం..



ప్రస్తుతం కూలీల కొరత బాగా ఉంది. పవర్ స్ప్రేయర్‌తో నీరు ఎక్కువగా పడుతున్నందున నీరు పోయటానికి ఇద్దరు కూలీలు అవసరం. డ్రోన్‌తో నీరు తక్కువగా పడుతుండటంతో పాటు సమయం బాగా కలిసొస్తుంది. రెండు గంటల్లోనే ఎనిమిది ఎకరాల పత్తిలో పురుగు మందు స్ప్రే జరిగింది. దీంతో సులభమైన పద్ధతిలో పురుగు మందు స్ప్రే చేసే అవకాశం లభిస్తుంది.

– దగ్గుల శ్రీనివాసరెడ్డి, రైతు, తల్లాడ

రోజుకు 50 ఎకరాల్లో..



డ్రోన్‌తో రోజుకు 50 ఎకరాల్లో వివిధ రకాల మందులు స్ప్రే చేయొచ్చు. ఎకరం పావుగంటలోనే స్ప్రే చేస్తుంది. బ్యాటరీ ద్వారా ఈ డ్రోన్ పని చేస్తుంది. డ్రోన్‌లను రైతులకు సబ్సిడీ రుణంతో సరఫరా చేయాలి. ఫోన్ చేస్తే పొలాల వద్దకు డ్రోన్, బ్యాటరీ చార్జింగ్ మిషన్‌తో ఆటోలో వెళ్లి మందు స్ప్రే చేసి వస్తుంటాం. రైతులకు సౌలభ్యంగా ఉంటుంది.

– సామినేని నాగేశ్వరరావు, డ్రోన్ నిర్వాహకుడు, కొత్త వెంకటగిరి

‘బీఆర్‌ఎస్‌ను కదిలించడం అసాధ్యం'



మాట్లాడుతున్న కమల్‌రాజ్

చింతకాని: అధికారంతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బీఆర్‌ఎస్ నాయకులను ప్రలోభాలకు గురిచేస్తున్నారని జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల రాజ్ తెలిపారు. చింతకానిలో శనివారం పార్టీ నాయకులతో సమావేశమైన ఆయన బీఆర్‌ఎస్ నాయకులను ప్రలోభాలకు గురిచేస్తూ కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారని ఆరోపించారు. అయినా మధిర నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీని కదిలించడం ఎవరివల్లా కాదనితెలిపారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు వెంకట్రామయ్య, నాయకులు మంకెన రమేష్, గురిజాల హన్మంతరావు, పొనుగోటి రత్నాకర్, వంకాయల పాటి సత్యనారాయణ, లచ్చయ్య, వేముల నర్సయ్య, చాట్ల సురేష్, చాట్ల భగవాన్, షేక్ షిలార్ సాహెబ్, పర్చగాని ఏడుకొండలు, షేక్ మదార్ సాహెబ్, జానిమియా, శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడు రాజీనామా

బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష పదవితో పాటు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు పెంట్యాల పుల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఆధ్వర్యాన జరుగుతున్న నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు కాంగ్రెస్‌లో చేతున్నానని వెల్లడించారు. ఇన్నాళ్లు తనకు సహకరించిన బీఆర్‌ఎస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

యూత్ కాంగ్రెస్ సమావేశంలో నాయకులు

మధిర: హైదరాబాద్‌లో శనివారం జరిగిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభాను చిబ్ హాజరు కాగా, మధిర నియోజకవర్గ అధ్యక్షుడు తూమాటి నవీన్‌రెడ్డి ఆయనతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా మధిర నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ వివరాలను వెల్లడించారు.

బ్యూటీషియన్ పోటీల్లో బహుమతి

మధిర: జాతీయస్థాయిలో నిర్వహించిన బ్యూటీషియన్ పోటీల్లో మధిరకు చెందిన చీదిరాల శిరీష ద్వితీయ బహుమతి సాధించారు. హైదరాబాద్‌లో ఆల్ ఇండియా హెయిర్ అండ్ బ్యూటీ అసోసియేషన్(ఐభా) ఆధ్వర్యాన పోటీలు జరగగా, తాను ఐభా అధ్యక్షుడు హమీదా రసూల్ చేతుల మీదుగా ద్వితీయ బహుమతి అందుకున్నానని తెలిపారు. ఈ సందర్భంగా శిరీషను పలువురు అభినందించారు.

డ్రెయినేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు

కారేపల్లి: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నిధులతో మండలంలోని కారేపల్లి క్రాస్‌రోడ్డు గ్రామంలో డ్రెయినేజీ నిర్మాణం చేపట్టేందుకు అధికారులు శనివారం ప్రతిపాదనలు పంపారు. ఇటీవల మండలంలో పర్యటించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో స్థానికులు డ్రెయినేజీ సమస్య తెలిపారు. దీంతో స్పందించిన ఎంపీ అధికారులను ఆదేశించడంతో అధికారులు పరిశీలించారు. పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజశేఖర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వినయ్, బాణోతు రాందాస్, ముత్యాల సత్యనారాయణ, సిద్దంశెట్టి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఎర్రుపాలెం: ఫొటోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మారగాని వెంకట్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని నిర్వహించిన నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో ఆయన మాట్లాడారు. జిల్లా ఉపాధ్యక్షుడు మురళీధర్, మండల కమిటీ అధ్యక్షులు జింకల హరనాథ్, సభ్యులు పసుపులేటి మహేష్, మోహన్‌రావు, శ్రీనివాసరావు, రాజారెడ్డి, నాగేశ్వరరావు, సీతారాం, ప్రసాద్, బాలు ఉన్నారు.

సెలవు కాకపోయినా అంగన్‌వాడీకి సెలవే



పిల్లలు లేని అంగన్‌వాడీ కేంద్రం

తల్లాడ: వర్కింగ్ డే అయినా తల్లాడ అంగన్‌వాడీ–2 కేంద్రం శనివారం తెరచుకోలేదు. ప్రభుత్వ పాఠశాలలకు సెలవు అయినంత మాత్రాన కేంద్రానికి కూడా సెలవుగా ఆ కేంద్రం టీచర్ భావించి ముందు రోజే పిల్లలకు శనివారం సెలవని ప్రకటించారు. దీంతో పిల్లలను వారి తల్లిదండ్రులు పంపించలేదు. టీచర్ సత్యావతి మాత్రం పాల ఆటో వస్తుందని కేంద్రానికి వచ్చి వెళ్లారు. ఈ విషయమై టీచర్ సత్యావతిని ప్రశ్నించగా మొదట తాను సెలవు పెట్టానని, ఆయా లేకపోవటంతో పిల్లలకు సెలవు ప్రకటించామని, ఆ తర్వాత తాను సెలవు పెట్టలేదని, పాల ఆటో వస్తుందని పాలు తీసుకొనేందుకు మాత్రమే వచ్చానని, కేంద్రం తెరవలేదని తెలిపారు. ఇదేమాదిరి మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలు వర్కింగ్ డే రోజు తెరుచుకోట్లేదు. కేంద్ర ప్రభుత్వం పౌష్టికాహారం అందించేందుకు ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాల్లో పర్యవేక్షణ లోపం ఫలితంగా సక్రమంగా నడవటం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సక్రమంగా లేని అంగన్‌వాడీలపై దృష్టి సారించాలని పిల్లల తల్లిదండ్రులు, పలువురు కోరుతున్నారు.

ఇళ్ల మరమ్మతులు చేపట్టాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సత్తుపల్లి: పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో సింగరేణి బాంబ్‌బ్లాస్టింగ్‌లతో నష్టపోయిన ఇళ్లకు మరమ్మతులు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. బాధితులతో కలిసి శనివారం సింగరేణి పీఓ ప్రహ్లాద్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, వీరయ్య, రమేష్, నాగరాజు, సూరయ్య, సత్యావతి, రమాదేవి, రాంబాబు, ప్రసాద్, రాజు పాల్గొన్నారు.

తిమ్మారావుపేటలో యూరియా పంపిణీ..



క్యూలో ఉన్న రైతులు

ఏన్కూరు: మండల పరిధిలోని తిమ్మారావుపేటలో యూరియా పంపిణీ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ మేరకు శనివారం ఈ కేంద్రం నుంచి యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

రామాలయ పునరుద్ధరణ పనులు పరిశీలన



పూజలు చేస్తున్న నందిని

మధిర: స్థానిక రైల్వేస్టేషన్‌లోని శ్రీ కోదండ రామస్వామి ఆలయం పునరుద్ధరణ పనులను అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశాక పనులపై ఆరా తీసిన ఆమె ఆలయ అభివృద్ధిలో భాగస్వామిని అవుతానని తెలిపారు. మాజీ కౌన్సిలర్లు మల్లాది సవిత, వాసు, బంజారాకాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు గుర్రం ప్రమీలతో పాటు లక్కినేని వెంకటరమణ, పోతినేని రమ, కూరాకుల రమ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఉన్నారు.

సంక్షేమానికి ఎల్లవేళలా కృషి

- ఎమ్మెల్యే మట్టా రాగమయి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

కల్లూరురూరల్/పెనుబల్లి/తల్లాడ: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజా సంక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేస్తుందని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. ఈ మేరకు కల్లూరు, పెనుబల్లి, తల్లాడ మండలాల్లోని లబ్ధిదారులకు శనివారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేస్తూ పేదల పక్షపాతిగా నిలిచిందన్నారు. కల్లూరు, పెనుబల్లిలో కల్లూరు సబ్‌కలెక్టర్ అజయ్ యాదవ్‌తో కలిసి చెక్కులు అందించగా ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, నాయకులు పసుమర్తి చందర్‌రావు, కల్లూరు, పెనుబల్లి తహసీల్దార్లు, పులి సాంబశివుడు, సూర్యనారాయణ, ఎంపీడీఓ చంద్రశేఖర్, మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, ఏనుగు సత్యంబాబు, పెద్దబోయిన శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, నీలాద్రి చైర్మన్ చిన్న నరసింహారావు, పెనుబల్లి మండలాధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, కీసర శ్రీనివాసరెడ్డి, సీతారాములు, చిన్న స్వామి, చీకటి రామారావు, మాధవరెడ్డి, బి.కోటేశ్వరరావు, తల్లాడలో నిర్వహించిన పంపిణీ కార్యక్రమంలో తహసీల్దార్ వి.సురేష్‌కుమార్, ఎంపీడీఓ సురేష్‌బాబు, నీరజ, ఆర్ఐ భాస్కర్, సొసైటీ అధ్యక్షుడు తూము వీరభద్రరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాపా సుధాకర్, రఘుపతిరెడ్డి, జక్కంపూడి కిషోర్, కటికి కిరణ్, అడపా అనిల్, గోవిందు శ్రీనివాసరావు, బొడ్డు వెంకటేశ్వరరావు, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

కేసులతో డబ్బు, సమయం వృథా



సత్తుపల్లిటౌన్: మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాస్



మధిర: రాజీపత్రం అందజేస్తున్న న్యాయమూర్తులు

సత్తుపల్లిటౌన్: క్షణికావేశంలో కేసులు పెట్టుకొని కోర్టుల చుట్టూ తిరగటంతో డబ్బు, సమయం వృథా అవుతుందని, రాజీపడటమే రాజమార్గమని సత్తుపల్లి జిల్లా అదనపు జడ్జి మారగాని శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు సత్తుపల్లి కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన ఉచిత లీగల్, ఉచిత న్యాయసాయం అందుతుందన్నారు. గ్రామాల్లో న్యాయ సాయం అందించేందుకు ప్యారాలీగల్ వలంటీర్లను నియమించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి షేక్ మీరాఖాసీం సాహెబ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.లావణ్య, సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ జె.గోపాలరావు, బార్ అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వరరావు, రూరల్ సీఐ ముత్తిలింగం, ఎస్సై కవిత, న్యాయవాదులు కూకలకుంట రవి, బోయినపల్లి రవికుమార్, విజయ్ పాల్గొన్నారు.

732 కేసులు పరిష్కారం..

మధిర: జాతీయ మెగా లోక్ అదాలత్‌లో భాగంగా మధిర కోర్టులో 732 కేసులు పరిష్కారమయ్యాయి. లోక్‌అదాలత్‌కు వచ్చిన కేసులను పరిష్కరించేందుకుగాను కోర్ట్‌లో రెండు బెంచీలు ఏర్పాటు చేసినట్లు జడ్జి ప్రశాంతి తెలిపారు. ఈ మేరకు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 428 కేసులు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 299 కేసులు పరిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వేముల దీప్తి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ భద్రయ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం.అబ్రహం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లారావు, మధిర రూరల్ ఎస్సై లక్ష్మీభార్గవి, మధిర టౌన్, ఎర్రుపాలెం ఎస్సైలు చంద్రశేఖర్, ఎం.రమేష్, కోర్టు సిబ్బంది వెంకట్, వెంకటేశ్వర్లు, సుజాత, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

‘బీజేపీ విధానాలతో ప్రమాదంలో ప్రజాస్వామ్యం'



ఎర్రుపాలెం : నినాదాలు చేస్తున్న సుదర్శన్‌రావు, నాయకులు

ఎర్రుపాలెం/వైరా: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ విధానాలతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, భూస్వామ్య, రాచరిక వ్యవస్థలు తిరిగి రావాలని ఆ పార్టీ కోరుకుంటోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. ఎర్రుపాలెం మండలం భీమవరంలో శనివారం జరిగిన సీతారాం ఏచూరి వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారీ వ్యవస్థ సమాజంలో శాంతిని కోరుకోదని తెలిపారు. కాగా, తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తూ ముస్లిం – హిందూ పోరాటంగా చిత్రీకరిస్తోందని ఆరోపించంచారు. తొలుత సీతారాం ఏచూరితో పాటు మాజీ సర్పంచ్ సామినేని రామారావు, చాకలి ఐలమ్మ చిత్రపటాలకు నివాళులర్పించారు. కాగా, వైరాలో జరిగిన సీతారాం ఏచూరి వర్ధంతి సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు బొంతు రాంబాబు, తాళ్లపల్లి కృష్ణ, చింతనిప్పు చలపతిరావు, మచ్చా మణి, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, పారుపల్లి కృష్ణారావు, బొంతు సమత, పొన్నం వెంకటేశ్వరరావు, దివ్వెల వీరయ్య, మద్దాల ప్రభాకర్, గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలల వర్కర్ల సమ్మె



కారేపల్లి: సమ్మెలో కార్మికులు, నాయకులు



సత్తుపల్లిటౌన్: నిరసన తెలుపుతున్న వర్కర్లు

కారేపల్లి: గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహాల్లో పనిచేస్తున్న డైలీవేజ్, పార్ట్ టైం వర్కర్లకు వేతనాలు చెల్లింపునకు విడుదల చేసిన జీఓ 64ను నిలిపివేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ కె.నరేంద్ర డిమాండ్ చేశారు. ఈ మేరకు హాస్టల్ డైలీవేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వర్కర్లు శనివారం మండలంలోని శాంతినగర్ ఆశ్రమ పాఠశాల బాలుర వసతిగృహం, మేకల తండా ఆశ్రమ పాఠశాల బాలికల వసతిగృహం, కారేపల్లిలోని పోస్ట్‌మెట్రిక్ బాలికల వసతిగృహాల్లో పని చేసే వర్కర్లు సమ్మెకు దిగారు. ఐఎఫ్‌టీయూ నాయకులు భూక్యా శివనాయక్ పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలిపారు. నాయకులు బొమ్మల అనంతరాములు, నంద్యా, సారంగి, పద్మ, సరస్వతి, కళావతి, లక్ష్మి, గురువమ్మ, శ్రీను, రాధమ్మ, బుజ్జయ్య, స్వరూప, నాగయ్య ఉన్నారు.

రెండో రోజుకు చేరిన సమ్మె..

సత్తుపల్లిటౌన్: గిరిజన పోస్టుమెట్రిక్ హాస్టళ్లలో పని చేస్తున్న అవుట్‌సోర్సింగ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె శనివారం రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహం వద్ద ఉద్యోగులు నిరసన తెలిపారు. సీపీఎం పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, బాలాజీ నాయక్, సీతారత్నం, లక్ష్మీదేవి, పార్వతి, సత్యావతి, లక్ష్మి, నాగమణి, ఎల్లమ్మ, సునీత, జమలమ్మ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

వందపడకల ఆస్పత్రిని అందుబాటులోకి తేవాలి

సత్తుపల్లి: కోట్లాది రూపాయ వ్యయంతో నిర్మించిన సత్తుపల్లి వంద పడకల ప్రభుత్వాస్పత్రిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్ అన్నారు. పార్టీ పట్టణ కార్యాలయంలో శనివారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపాల్టీలో డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పరచాలని, ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బానోతు విజయ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగస్వామి, మన్నేని నర్సింహామూర్తి, సాయి వర్ధన్, ఈడా గణేష్, మంద శివ, కార్తీక్ యాదవ్, బండి ఆంజనేయులు, దుర్గ రాణి, మెరుగు శేషగిరి, శ్రావణ్‌కుమార్, సాదినేని జగదీష్‌రాజ్ పాల్గొన్నారు.

భగవద్గీత పారాయణం



పారాయణం చేస్తున్న భక్తులు

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో అంకమ్మతల్లి దేవాలయంలో శనివారం భక్తులు కోటి భగవద్గీతా పారాయణం చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బేతుపల్లి, సత్తుపల్లి పరిసర గ్రామాల నుంచి సుమారు మూడువేల మంది భక్తులు పాల్గొన్నారు.